కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 13 మార్చి 2026


## వినియోగదారులకు వంటగ్యాస్ కొరత లేకుండా చూడాలి

### తహసిల్దార్ శివకుమార్



**పీలేరు, మార్చి 12 ప్రభాతవార్త:**
పీలేరు మండల పరిధిలో ఉన్న వంటింటి గ్యాస్ యజమానులకు గురువారం తహసిల్దార్ శివకుమార్ గ్యాస్ కొరతపై అవగాహనపై సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతమంది వంటగ్యాస్ సిలిండర్లు కొరతగా ఉందని తప్పుడు సమాచారం అందిస్తే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహ రించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు అదేవిధంగా డీలర్లకు నల్ల బజారులో వంటింటి గ్యాస్ లు సిలిండర్లు కనిపించకూడదని అలా ఎవరైనా బ్లాక్ మార్కెట్కు తరలిస్తే డీలర్ల పై చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు దుర్గా గ్యాస్ యజమాని పిలిపించి గ్యాస్ సిలిండర్లు ఎలా ఉపయోగించాలి బ్లాక్ మార్కెట్కు తరలించకుండా వినియోగదారులకు ఎలా అందించాలి అనే అవగాహన కల్పించారు అదేవిధంగా సిలిండర్లు బుక్ చేసుకున్న వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందజేసి వంట గ్యాస్ కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత కూడా యజమానులు లేదనని ఆయన తెలిపారు. వంట గ్యాస్ సిలిండర్లపై తప్పుడు సమాచారాన్నినమ్మకండి తాసిల్దార్ శివకుమార్ విజ్ఞప్తి చేశారు.

## అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి

### 15 మంది సిబ్బంది సస్పెన్షన్

**మదనపల్లె క్రైమ్ మార్చి 12 ప్రభాతవార్త.**
క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో ఒక అవినీతి తిమింగలం చేసిన పని జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నమయ్య జిల్లా కేంద్ర పోలీస్ కార్యాలయంలో జరిగిన భారీ ఆర్థిక అవకతవకలపై విచారణ పూర్తి చేసిన ఎస్పీ ధీరజ్ ప్రధాన నిందితుడితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా ఏర్పడిన 2022 సంవత్సరం నుంచి రాయచోటి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయ కుమార్ రెడ్డి ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. అతను వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను ఆసరాగా చేసుకుని, ఏకంగా రూ. 37 లక్షల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించాడు. తనకు అనుకూలంగా ఉండే కొంతమంది సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్న జయ కుమార్ రెడ్డి, కమిషన్ల కోసం ఇతరుల జీతాలను వీరికి మళ్లించేవాడు. గతంలో మృతి చెందిన ఓ హోంగార్డు పేరుతో నిరంతరాయంగా జీతం జమ చేస్తూ వస్తుండటంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. అంతర్గత తనిఖీల్లో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్, అదనపు ఎస్పీ వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపించారు. ఆధారాలు దొరకడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. మిగతా 2వ పేజీలో

## పీపుల్స్ ఫ్రెండ్లీగా అటవీ శాఖ

# పనితీరు మారాలి

### ఏఐ సాయంతో వైద్య ఖర్చులు తగ్గించేలా చర్యలు

### వేసవిలో వడగాలుల మరణాలు ఉండకూడదు

### జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు



**మదనపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:**
ప్రభుత్వంలోని అన్ని విభాగాలు ప్రజా కోణంలోనే ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, జరుగుతోన్న ప్రగతికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ముఖ్యంగా అటవీ శాఖ పనితీరు పీపుల్స్ ఫ్రెండ్లీగా మరింతగా మారాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక జూనియర్ ఐఏఎస్‌లకు హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చేలా సీనియర్లు సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఏఐ సాయంతో వైద్య పరీక్షలు నిర్వహించే వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయం. తక్కువ వ్యయంతో పోర్టబుల్ గా ఉండేలా మెడ్ టెక్ టూల్స్ తయారు చేయాలి. ఆర్టీఐహెచ్ ద్వారా మరిన్ని ఆవిష్కరణల్ని చేసి ప్రజారోగ్యం కోసం వినియోగిద్దాం. రూట్, రోడ్ ఆప్టిమైజేషన్ కూడా చేసుకుని 108 అంబులెన్సులు త్వరితగతిన చేరుకునేలా చూడాలి. మారుమూల ప్రాంతాల్లో ఉండే వ్యక్తులను కూడా అతి తక్కువ టైమ్ లో 108 చేరుకోవాలి. ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనాలు ఉన్నాయి. వడగాలుల ప్రభావంపై ముందుగానే ప్రచారం చేపట్టాలి. వేసవిలో ప్రజలు సురక్షితంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పశువులకు నీటి తొట్టెలను పెద్ద ఎత్తున నిర్మించాం. ఆ తొట్టెల్లో నీళ్లు నింపేలా చర్యలు తీసుకోవాలి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి పశు భీమా పథకాన్ని కూడా సమర్థంగా అమలు చేయాలి. ఎండలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అభివృద్ధికి అటవీశాఖ ఆటంకంగా మారకూడదు అభివృద్ధికి, మౌలిక సదుపాయల కల్పనకు అటవీ శాఖ సహకరించాలి. నాలుగోసారి సీఎంగా చేస్తున్నాను.. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి అటవీ శాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే డిప్యూటీ సీఎంతో మాట్లాడాను.మళ్లీ మరో సారి మాట్లడతాను. పోలీసు డిపార్ట్మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారిపోయింది. కానీ ఫారెస్టు డిపార్టుమెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా లేరు. మారాల్సిన అవసరం ఉంది. అటవీ శాఖ గ్రీన్ కవర్ పెంచే అంశంపై దృష్టి పెట్టాలి. బయోడైవర్సిటీకి వెళ్లాలి. ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలి. ఫారెస్టు అధికారులు జిల్లా కలెక్టర్ కిందే పనిచేయాలని గుర్తుంచుకోవాలి. కలెక్టర్లు చెబుతున్నా... అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగానే పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలి. సర్వే చేస్తున్న సమయంలో ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ తదితర క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్ గుర్తించాలి. కొందరు అటవీ శాఖ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా..? నడకదారిన శ్రీశైలం వస్తున్న భక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు.. ఆ తర్వాత రోజే తొక్కిసలాట అయ్యే పరిస్థితి వచ్చింది. బద్వేలులోనూ అటవీ శాఖ ఇదే తరహాలో వ్యవహరించింది. ఏమైనా ఇబ్బందులుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ప్రజలను ఇబ్బంది పెట్టేలా.కార్యక్రమాలకు ఆటంకం కలిగేలా వ్యవహరించకూడదు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వినూత్న ఆలోచనలు చేయాలి. స్టార్టప్ కంపెనీలు, యువతలో ఉన్న ఇన్నోవేషన్లను ప్రొత్సహించేందుకు ఆర్టీఐహెచ "(రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) అధికారులు పని చేయాలి. ఆర్టీఐహెచ్‌ను మరింత యాక్టీవ్ చేయాల్సిన అవసరం ఉంది. వినూత్నంగా ఆలోచిస్తారు కాబట్టే.శిగ,బీకు యువ అధికారులను నియమించాం. యువ అధికారులకు సీనియర్లు సహకరించాలి.. వారికి హ్యాండ్ హోల్డింగ్ అందించాలి "అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. మిగతా 2లో

## ఇసుక అక్రమాలపై కఠినంగా

# వ్యవహరిస్తాం

### తహసిల్దార్ శివకుమార్



**పీలేరు మార్చి 12 ప్రభాతవార్త:**
మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీ పించానది ఒడ్డున నిల్వ ఉంచిన 60 టన్నుల ఇసుక రీచ్ ను స్వాధీనం చేసుకున్నట్లు భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి తహసిల్దార్ శివకుమార్ గురువారం ఇసుక రీచ్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ఇసుక రీచ్ లు కేవలం ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు మాత్రమే అధికారులు అనుమతితో ఇసుక తరలించాలని అన్నారు. అలా కాకుండా ఇసుక వ్యాపారంగా వృత్తిగా ఎంచుకొని ఇసుక కబ్జాదారులు అక్రమంగా ఇసుక తరలిస్తే కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేస్తామన్నారు అదే కాకుండా మన పరిధిలో ఉన్న ఇసుకను పక్క రాష్ట్రాలకు జిల్లాలకు తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అటువంటి వార్తలు పుకార్లేనని ఇప్పటికే గ్రామాల్లో ఇసుకరీచులపై గ్రామ రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ నిర్వహించి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు..

## చిరు వ్యాపారస్తులకు

# అండగా ఉంటాం

### అక్రమ వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మార్చి 12 ప్రభాతవార్త:**
వైకాపా పాలన మాదిరి కూటమి ప్రభుత్వంలో దోపిడీ ఉండదనీ, పట్టణంలో గేటు వసూళ్ల పేరుతో అక్రమంగా వసూళ్లు చేస్తే సహించేది లేదని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు హెచ్చరించారు. రేపటి నుంచి అక్రమ వసూళ్లకు చరమగీతం పాడుదామని చిరు వ్యాపారులకు హామీ ఇచ్చారు. పార్టీ కార్యాలయంలో జగన్మోహన్ రాజును పట్టణంలోని చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున వచ్చి కలిసి అక్రమ వసూళ్లపై ఫిర్యాదు చేశారు. నియమ నిబంధనల మేరకే ఇకపై గేటు వసూళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చిరు వ్యాపారుల నుంచి అధికంగా గేటు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారస్తులను ఇబ్బంది పెడితే ఎంతటి వారైనా క్షమించే ప్రసక్తే లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు, చిరు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బద్వేలులో చెరువునైనా, వాగునైనా ..

# రిజిష్టర్ చేస్తాం..!

- ఏ అధికారి వచ్చినా నిబంధనలు తుంగలో తొక్కడమే
- పోరంబోకు, డీకేటి స్థలాలు చెప్పనవసరం లేదు
- డబ్బులు ఇస్తే ఎలాంటిది అయినా రిజిష్టర్గా మారిపోతుంది
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు



**బద్వేలు , మార్చి 12, ప్రభాతవార్త :**
పేదవాడు ఒక సెంటు స్థలం ఆక్రమించినా... ఇంటిపక్కన ఉన్న స్థలం స్వాదీనం చేసుకున్నా వెంటనే అధికారులు అప్పటికప్పుడు సర్వే చేసి హెచ్చరిక బోర్డుల నాటుతారు. ఇలా చెరువులు , వాగులపై కన్నేసి లక్షల రూపాయల స్థలాలలను కోట్ల రూపాయలుగా మార్చుకునేందుకు రిజిష్టర్లుగా చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఎందుకంటే వాళ్లు బడా నాయకులు , రాజకీయ నాయకులు కాబట్టి ఎవరు ఏమి చేయలేరనే ధైర్యం. అదే పేదవాడు అయితే ఎప్పుడో కేసులు పెట్టేవారు. ఇది బద్వేలు పరిస్థితి. ఏదైనా రిజిష్టర్ చేస్తాం. డబ్బే ముఖ్యంగా వ్యవహరించడం వలనే ఇలా జరుగుతుంది. ఒక నాయకుడు ఏకంగా చెరువునే రిజిష్టర్ చేయించుకున్నా అదికారులు పట్టించుకోలేదు. పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని నాగభూషణం కళాశాల ఎదురుగా ఉన్న 1157/1 సర్వేనంబరు ఉండేది ఒక చోట అయితే చెరువు పోరంబోకు స్థలం హద్దులు చూపి 2024లో రిజిష్టర్ చేయించారు. ఇందుకు భారీగా డబ్బు ముట్ట చెప్పినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మైదుకూరు రోడ్డులోని కాలేజి మిట్ట గుంతపల్లె డౌన్‌లో ఉన్న కల్వర్టును పగులకొట్టారు. అప్పుడు ఎవరూ పట్టించుకోకపోవడంతో నెమ్మదిగా కల్వర్టులపై నిర్మాణాలు చేసుకున్నారు. ఇప్పుడు ఆ కల్వర్టులను రిజిష్టర్ చేయించారు. ఎన్నో ఏళ్లుగా కల్వర్టుగా నీటి ప్రవాహ కాలువలు ఒక్కసారిగా ఎలా రిజిష్టర్ అవుతాయో అర్థం కాని పరిస్థితి. ఇక్కడ కూడా వేరే సర్వేనంబరు వేసి ఒక రాజకీయ నాయకుడు రిజిష్టర్ చేయించుకున్నట్లు సమాచారం. వీటిలో కూడా అధికారులకు భారీగా డబ్బులు ముట్టచెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉంటే గురుకుల పాఠశాల వద్ద డీకేటి స్థలాలను పక్కనే ఉన్న రిజిస్ట్రేషన్ నెంబరు వేసి ఒక రాజకీయ నాయకుడు రిజిస్ట్రేషన్ చేయించారు. వీటిలో కూడా అధికారులకు భారీగా చేతులు తడిపినట్లు సమాచారం. బయటపడినవి కొన్ని అయితే , పడనివి ఎన్నో ఉన్నాయని పలువురు అంటున్నారు. ఇలా బద్వేలులో ఏదైనా డబ్బులు తీసుకుని రిజిష్టర్ చేయడం పరిపాటి కావడంతో, ఉన్నతాదికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం వలన మిగిలిన వారు కూడా ఎలా రిజిష్టర్ చేయించుకోవాలనే దానిపై ఆలోచనలో పడుతున్నారు. ఒకవేళ రిజిష్టర్ అయినా వాటిని అధికారులు రద్దుచేయకుండా ఉండడం మరోవిశేషం.ఇంత ..మిగతా 2వ పేజీలో

## రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడుల ప్రోత్సాహం

**రాయచోటి, మార్చి 12 ప్రభాతవార్త:**
ఏపీఐఐసీ 251వ బోర్డు సమావేశంలో రాయచోటికి చెందిన డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు మంగళగిరి ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయంలో ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, వీసీ ఎమ్‌డీ శ్రీ అభిసిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో 251వ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాయచోటికి చెందిన ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి ఇతర డైరెక్టర్లతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహంపై విస్తృతంగా చర్చించారు. వివిధ పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులు వివరించారు. కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై సూచనలు చేశారు. సంబంధిత అధికారులు మరియు డైరెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## వివాహిత అనుమానాస్పద మృతి

**రాజంపేట, మార్చి 12 ప్రభాతవార్త:**
మండలంలోని బోయినపల్లి లో గురువారం విషాద ఘటన చోటు చేసుకుంది. బోయినపల్లిలో నివాసం ఉంటున్న రైల్వే లోకో పైలట్ శ్రీరామ్ శ్రీనివాసులు భార్య శ్రీరామ్ కృష్ణవేణి గురువారం ఉదయం అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకుని మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం శ్రీనివాసులుకు ఇది రెండో వివాహం. మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బోయినపల్లిలో నివాసం ఉంటున్న ఈ దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు ఉన్నట్లు తెలుస్తోంది. కృష్ణవేణి మృతిపై బంధుమిత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తూ, ఆమె మృతికి భర్త కారణమై ఉండవచ్చని ఆరోపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన డిఈ

**దువ్వూరు, మార్చి 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పంచాయతీరాజ్ శాఖ డీఈ మధుసూదన్ బాబు గురువారం తనిఖీ చేశారు. ఇడమడక, చింతకుంట, కానగూడూరు, మూడిళ్ల పల్లె గ్రామాల్లో నిర్మిస్తున్న సిసి రోడ్డు అలాగే పంచాయతీ భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మంజూరైన పనులను మార్చి చివరిలోగా పూర్తి చేయాలన్నారు. అలాగే మూడిళ్లపల్లె, బుక్కాయ పల్లే, మాసనపల్లె, నేలటూరు గ్రామాల్లో పంచాయతీ భవనాలు పూర్తి కావస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుబ్రహ్మణ్యం, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ల సదస్సులో పెట్టుబడి ప్రతిపాదనలపై సీఎం సమీక్ష

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో జిల్లా కలెక్టర్ల మధ్య పోటీ పెట్టాలి

### జిల్లాల్లో ఉన్న అవకాశాలు అనుకూలతల ఆధారంగా పెట్టుబడులు సహా వివిధ రంగాలను ప్రొత్సహించేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ముఖ్యమంత్రి



**మదనపల్లి మార్చి 12 ప్రభాతవార్త :**
రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి, పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి, పెట్టుబడులు వస్తే స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజిజయన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్‌కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రములు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి. జిల్లాల్లో పెట్టుబడులు మీటింగులు పెట్టాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెసులో జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019, 24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది. వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014,19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. స్ట లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి. లేదా ఐటీని ప్రమోట్ చేయాలి. ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదోక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకుని.. అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. ఆయా జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేయాలి.. పెట్టుబడులను ఆకర్షించాలి. అందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు.మంత్రులు అనుకోకూడదు. హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ఐఎస్‌బి వచ్చిందన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు



**ముద్దనూరు, మార్చి12 ప్రభాతవార్త:**
విద్యార్థి దశ నుంచే ఇష్టపడి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని సిఐ. నగేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని కొరపాడు గ్రామంలో గురువారం నాడు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సరస్వతీ పూజ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సిఐ సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి సైబర్ నేరాలు, సోషల్ మీడియా, పోక్స్ చట్టం, వంటి వాటిపై అవగాహన కలిగి ఉండి ఏదైనా సమస్య సంభవించినప్పుడు ధైర్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిల బృందం మరియు మహిళ కానిస్టేబుల్ వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**లక్కీరెడ్డిపల్లి ; మార్చి 12, ప్రభాత వార్త**
దివంగత ముఖ్యమంత్రి డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం పురుడు పోసుకున్న పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని లక్కీరెడ్డిపల్లి ఏంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండలములోని వైస్సార్సీపి కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తో కలిసి వైస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వైస్సార్సీపీ యువనాయకుడు గజేంద్రా రెడ్డి, సర్పంచ్లు వెంకట నారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, రమణయ్య, జనార్దన్ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, మహేంద్ర బాబు, చెంద్రాయుడు, ఎంపీటీసీ సభ్యులు శంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, దస్తగిరి, మాజీ సర్పంచ్ దుర్గయ్య, ఉపసర్పంచ్లు రాజా రెడ్డి, నరేష్,, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 14 సం ఆడపిల్లలకు హెచ్.పి.వి. వ్యాక్సిన్



**ఒంటిమిట్ట, మార్చి.12.ప్రభాతవార్త**
రాష్ట్రంలోని ఆడపిల్లల శ్రేయస్సు కొరకు ప్రతిష్టాత్మకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలకు ఉచితంగా ప్రవేశపెట్టిన హెచ్.పి.వి. వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన ఒంటిమిట్ట ప్రభుత్వ వైద్యశాలలో గురువారం వైద్యాధికారిణి భావన, డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు అడ్డలూరి .ముద్దుకృష్ణారెడ్డి హాజరు కావడం జరిగింది. వైద్యులు భావన, అరుణ జ్యోతి 14 సంవత్సరములు ఉన్న ఆడపిల్లలకు హెచ్. పి, వి. (హ్యూమన్ ,ప్యాపిలోమా, వైరస్) వ్యాక్సిన్ ను వేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ వ్యాధి రాకుండా రక్షణ కల్పిస్తుందని కావున 14 సంవత్సరముల ఆడపిల్లలందరూ కచ్చితంగా వేయించుకొని రక్షణ పొందాలన్నారు. వ్యాక్సిన్ వేసిన తర్వాత పరిశీలన నిమిత్తము 30 నిమిషాలు వైద్యశాలలో ఉంచుకొని వాటి వలన ఎటువంటి దుష్పరిణామాలు లేవని నిర్ధారణ చేసుకున్న తర్వాత వ్యాక్సిన్ ధ్రువీకరణ పత్రం ఇచ్చి పంపించడం జరిగిందన్నారు. వ్యాక్సిన్ వేయించుకున్న ఆడపిల్లలకు జడ్పిటిసి సభ్యుడు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, పిహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ, ఆశా వర్కర్లు, స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబాండాలు వేయడం తగదు




**ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 12 ప్రభాతవార్త:**
తనపై అబాండాలు వేయడం సరికాదని జనసేన నాయకులు, ప్రొద్దుటూరు బలిజ సంఘం నాయకులు అల్లం చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల స్థానిక పాత మార్కెట్ లోని ఆంజనేయస్వామి పాలకమండలి ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు తాను వైసిపి వారికి మద్దతుగా పని చేశానని జనసేన నాయకులతో మాట్లాడారని, కానీ కేవలం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చిన్న కుమార్తె వివాహ రిసెప్షన్ సమయంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వీధిలో అందరితో పాటు తనకు ఆహ్వానం పలికారని స్పష్టం చేశారు. తాను గత ఎన్నికల్లో జన సేనాని పవన్ కళ్యాణ్ సూచనలతో కూటమి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించానని గుర్తు చేశారు. అదేవిధంగా తాను బలిజ సంఘం తరపున కార్యాలయం ఏర్పాటుకు కృషి చేశానని, విదేశీ విద్యకు సహకరించారని, కుట్టు మిషన్ల పంపిణీ, కాపు కులస్తుల వివాహ పరిచయ వేదిక నిర్వహించానని వివరించారు. తనపై ఘంటసాల వెంకటేశ్వర్లు బలిజ సంఘం ఎన్నికలలో గెలవాలని సవాల్ విసిరారు. అదేవిధంగా జనసేన నాయకులు మాదాసు మురళీ మాట్లాడుతూ జనసేన నాయకులు ఎవరూ కూటమికి వ్యతిరేకంగా పనిచేయరని, బహిరంగ విమర్శలు చేయడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సుబ్రహ్మణ్యం, సుబ్బారావులు పాల్గొన్నారు.

## ప్రథమ సోపాన పరీక్షలలో స్కౌట్ మరియు గైడ్ విద్యార్థులు

**నిమ్మనపల్లి మార్చి 12 ప్రభాతవార్త**
స్కౌట్స్ గైడ్స్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సోపాన పరీక్షలు నిర్వహించినట్లు నిమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) ప్రధానోపాధ్యాయులు ఎం. రవీంద్ర తెలిపారు. గురువారం ఉదయం పాఠశాలలో నిర్వహించిన ఈ పరీక్ష కు 34 మంది స్కౌట్ విద్యార్థులు, 28 మంది గైడ్స్ విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష లో విద్యార్థుల లో ఉన్న రీఫ్నాట్, క్లోఫ్ హిచ్, బౌలైన్ వంటి నాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, ప్రథమ చికిత కిట్ తయారీ, విజిల్ సంకేతాల పరిజ్ఞానాన్ని పరిక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో స్కౌట్ మాస్టర్లు యం. రమణప్ప, టి. రెడ్డిశేఖర్, జి.హరి ద్వారక, గైడ్ కెప్టెన్ లు ఎం. రెడ్డెమ్మ, జి. శారద స్కౌట్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బ్రోచర్‌ను ఆవిష్కరించిన అధికారులు



**తంబళ్లపల్లె మార్చి 12 ప్రభాతవార్త :**
అన్నమయ్య జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలం మీట్లో వి బి జి రామ్జీ జీనూ తన ఉపాధి చట్టం లో 125 రోజుల పని దినాల పెంపు బ్రోచర్ను ఎంపీపీ శ్యామలా కోటిరెడ్డి, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఏపీఓ అంజనప్ప, ప్రత్యేక ఆహ్వానితుడు ఎరుకుల్ రెడ్డి ఆవిష్కరించారు. నూతన ఉపాధి హామీ చట్టంతో కూలీలకు పని దినాలు పెంపుతో పాటు నిరుద్యోగ భృతి, సకాలంలో వేతనాలు చెల్లింపు, భవిష్యత్తు ప్రణాళికలపై మండల సర్వసభ్య సమావేశంలో అవగాహన కల్పించారు.

## హెచ్‌పీవీ టీకాను ప్రారంభించిన డా.జేవీఆర్ ప్రసాద్



**పెండ్లిమర్రి, మార్చి 12, ప్రభాతవార్త:**
బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్‌పీవీ టీకాను పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.జేవీఆర్ ప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఈవో శ్రీదేవి మాట్లాడుతూ స్త్రీలలో వచ్చే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు అవసరమైన టీకాలు మన పీహెచ్‌సీకి వచ్చాయని మండలంలోని 14 నుంచి 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు అందరికీ ఈ టీకాలు అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని 3 నెలల పాటు నిర్ణీత రోజుల్లో పెండ్లిమర్రి పీహెచ్‌సీలో మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. సద్వినియోగంచేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. టీకాలు వేయించుకున్న బాలికలకు డాక్టర్ సర్టిఫికెట్ కూడా అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి

మొదటి పేజీ తరువాయి

ప్రధాన నిందితుడు జయ కుమార్ రెడ్డితో పాటు, సీనియర్ అసిస్టెంట్ సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్స్, హరిబాబు, రాజేష్ బాబు, కానిస్టేబుల్స్ శ్రీరాములు, రాఘవేంద్ర, నాగరాజ రెడ్డి, మస్తాన్ ప్రసాద్, మోహన్ కుమార్, కె. రమేష్ కుమార్, సి. జయచంద్ర, సి. విజయ్ కుమార్, ఆర్. సుబ్బయ్య, కె. వెంకట సిద్ధులు, వి. శ్రీనివాసులు లను సస్పెండ్ చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్పీ ఈ చర్యల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం హుండీ ఆదాయం రూ. 4,11,893



**ప్రొద్దుటూరు అర్బన్ , మార్చి 12, ప్రభాతవార్త :**
పట్టణంలోని బొల్లవరం లో వున్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 6 నెలలకు గాను మొత్తం రూ. 4,11,893 హుండీ ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ దాదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సభ్యులు కార్యనిర్వాహణాధికారి బివి జగన్మోహన్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో హుండీ పర్యవేక్షకుడు పివి సురేష్ కుమార్ రెడ్డి, బొల్లవరం టిడిపి నాయకులు యనమల రామసుబ్బారెడ్డి, యనమల రాజగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోడావుల వెంకటరమణ, నాయకులు దొంతి రెడ్డి భాస్కర్ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బద్వేల్ అర్బన్, మార్చి 12 , ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బద్వేల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా మాట్లాడుతూ పార్టీ స్థాపనకు 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్లు గోపాల స్వామి, సాయికృష్ణ ఇరగమ్ రెడ్డి భాస్కర్ రెడ్డి, ఓబుల్ , వంకల పెద్దపోలి రెడ్డి, పుత్త శ్రీరాములు, అమ్మవరం వెంకటేశ్వర రెడ్డి సూరారెడ్డి, ఎంఆర్ఎఫ్ టైర్స్ గుర్రంపాటి రమణారెడ్డి, యద్దారెడ్డి, అనిల్ కుమార్ రాజ్, బిజ్జం రమణ బోధపడు రామసుబ్బారెడ్డి సరిటాల మోలాలి గురువు రెడ్డితో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సింగల్‌విండోచే యూరియా పంపిణీ



**నిమ్మనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నిమ్మనపల్లె సింగల్‌విండోలో ఆశాఖ అధ్యక్షులు పుర్రా వెంకటరమణ ఆద్వర్యంలో గురువారం 160 బ్యాగులు యూరియాను రైతులకు పంపణీ చేశారు. ఈకార్యక్రమంలో సింగల్‌విండో త్రీమెన్ కమిటీ సభ్యులు చెన్నూ, చిన బాబులు పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కలికిరి, మార్చి 12, ప్రభాతవార్త:**
కలికిరి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌కుమార్‌రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ అనీఫ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ హాజరయ్యారు. స్థానిక బస్టాండు ఎదురుగా గల దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ఆర్ ఆశయాల సాధనకు ఆయన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, కలికిరి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంభం ద్వారకనాథ్‌రెడ్డి, కలికిరి పంచాయతీ వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు హనీఫ్, రత్నశేఖర్‌రెడ్డి, మధు రెడ్డి, శివాజీ, ఎస్టీడీ హరి, సమీవుల్లా, ఇంతియాజ్, షమన్‌షా, జావీద్, సుబహాన్, జాకీర్ అఫ్రిది, నరేష్, యుగంధర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రిజిష్టర్ చేస్తాం..!

మొదటి పేజీ తరువాయి



జరుగుతుంటే పట్టించుకునే నాధుడే లేకపోవడంతో బద్వేలులో చెరువులు, కుంటలు వాగులు , పోరంబోకు , డీకేటి స్థలాలను వదలకుండా ఏదైనా రిజిష్టర్ చేయించుకునేందుకు కొందరు అధికారులతో బేరసారాలు చేయడం మొదలు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా కొనసాగితే బద్వేలులో ఉన్న 70 శాతం డికేటి రిజిష్టర్లుగా మారే అవకాశం ఉండడమే కాకుండా లక్షలాది రూపాయల స్థలాలు కోట్ల రూపాయలు పలికే అవకాశం లేకపోలేదు.

## దేవస్థానంలోకి దూసుకెళ్ళిన కారు



**చౌడేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త**
దేవస్థానంలోకి కారు దూసుకెళ్ళగా అందులోని బెలూన్‌లు తెరచుకోవడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా బయట పడిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. చౌడేపల్లి-బోయకొండ ప్రధాన రహదారిలో గురువారం తెల్లవారు జామున పెద్దకొండామర్రి సమీపంలోని గువ్వకుంట మలుపులో వున్న ఆంజనేయస్వామి దేవస్థానానికి ఇటుగా వస్తున్న కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో పుంగనూరుకు చెందిన పదవీ విరమణ చెందిన ఆర్ఎస్ఐ హరినాథ్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. ప్రమాద సమయంలో సీటుబెల్టు పెట్టుకోవడం వల్ల బెలూన్‌లు తెరచుకోవడంతో ప్రాణాపాయస్థితి నుంచి బయట పడ్డాడని ప్రమాదస్థలిలో అందరూ అనుకొన్నారు. స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడి ఆత్మహత్యాయత్నం



**చౌడేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త**
ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని దిగువపల్లి పంచాయతీ అప్పినేపల్లికి చెందిన శ్యామసుందరం(22)ఇంట్లో పనులు చూసుకొంటూ వున్నాడు. ఈక్రమంలో తల్లిదండ్రులు ఒక విషయంలో మందలించారన్న నెపంతో యువకుడు ఇంట్లోనే వున్న పెట్రోల్‌ను ఒంటి పోసుకొని నిప్పంటించుకొన్నాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు 108సేవల ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తిరుపతికి సిఫారస్సు చేసారు.

## భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా దండా కేశవ



**బద్వేలు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త**
బద్వేల్ పట్టణానికి చెందిన దండా కేశవ ను భారతీయ జనతా పార్టీ వైయస్సార్ కడప జిల్లా ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్నికయ్యారు. నియమించినందుకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పుటిక వెంకటరమణా మరియు నా నియమాకాని కి సహరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు, అనంతరం దండా కేశవ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినందుకు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు,

## యర్రగుంట్లలో హెచ్పివి వ్యాక్సిన్ ప్రారంభం



**యర్రగుంట్ల మార్చి 12,ప్రభాతవార్త:**
యర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం డాక్టర్ జోష్ణ, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్పివి వ్యాక్సిన్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల తహశీల్దార్ శోభన్ బాబు పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 నుండి 16 సంవత్సరాల బాలికలకు వ్యాక్సిన్ తీసుకోవడం వలన గర్భాశయ్య. ముఖ ద్వారం క్యాన్సర్ లాంటి జబ్బులు బాలికలు భవిష్యత్తులో విముక్తుల అవుతారని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌పివి టీకాతో బాలికలకు పరిపూర్ణమైన ఆరోగ్యం



**ముద్దనూరు, మార్చి12 ప్రభాతవార్త:**
మహిళల్లో వచ్చే గర్భాశయం ముఖద్వారా క్యానర్‌ను నివారించేందుకు ప్రతి ఒక్క మహిళ తప్పకుండా హెచ్‌పివి టీకా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని గురువారం టీకా వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారిని కరిష్మా, మండల ఎంపీపీ పుష్పలత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాటాడుతూ ప్రతి మహిళ 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసులో తప్పకుండా హెచ్‌పివి టీకా వ్యాక్సినేషన్ చేయించుకోవాలని సూచించారు. చిన్న వయస్సు లోనే ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వ్యాక్సినేషన్ అనంతరం ప్రతి మహిళకు సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ వేణి , హెల్త్ ఆఫీసర్ వై ప్రసాద్ యాదవ్, వైస్ యమ్‌పిపి, రేణుక, ఇంద్రాణి, సూపర్ వైజర్ రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్, జగదీష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎద్దులవారిపల్లె పంచాయతీలో ముమ్మరంగా సిసి రోడ్లు



**తంబళ్లపల్లె మార్చి 12 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె మండలం ఎద్దుల వారి పల్లి పంచాయతీలోని నాయనవారి పల్లి, జన్నెవారిపల్లి, గౌడసానిపల్లి గ్రామాలలో సుమారు 14 లక్షలతో వి బి జి రాంజీ ఉపాధి హామీ పథకంలో సిసి రోడ్లు పనులు ముమ్మరంగా చేపట్టినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ, నరసింహులునాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా సిసి రోడ్లు ప్రారంభించి నాణ్యత లోపం లేకుండా పనులు వేగవంతం చేసినట్లు చెప్పారు. సిసి రోడ్ల నిర్మాణం పై స్థానిక ప్రజలు టిడిపి నాయకులు, కూటమి ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ నైతిక విలువల తోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



**చిన్నమండెం మార్చి 12 ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలతో ఉన్నప్పుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తహసీల్దార్ రామాంజులు పేర్కొన్నారు. ఆయన గురువారం మల్లూరు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ కలిగిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. అనంతరం యస్.ఐ.సుధాకర్ మాట్లాడుతూ దుర్వేశనాలకు దూరంగా ఉండి అంతర్గత క్రమశిక్షణతో శారీరిక మానసిక వత్తిడిని జయంచవచ్చన్నారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టం తో చదివితే మంచి ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయుడు రెడ్డెన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తిమ్మారెడ్డి, మల్ రెడ్డి. ఉపాధ్యాయులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత



**కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కడప నగరపాలక సంస్థ కమిషనర్ కూచిపూడి రాకేష్ చంద్ర అధికారంలోను ఆదేశించారు. మార్నింగ్ విజిట్‌లో భాగంగా గురువారం కడప నగర పరిధిలోని పుట్లంపల్లి ఎంసీసీ (మైక్రో కంపోస్టింగ్ సెంటర్) ను కార్పొరేషన్ కమిషనర్ రాకేష్ చంద్ర సందర్శించారు. నగరంలో సేకరించబడుతున్న తడి చెత్తను శాస్త్రీయ విధానంలో ప్రాసెస్ చేసే ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు. తడి చెత్తను సమర్థవంతంగా ప్రాసెస్ చేసి పర్యావరణానికి అనుకూలంగా నిర్వహించాల్సిందిగా సూచించారు. అనంతరం కోకోనట్ ప్రాసెస్ ప్లాంట్ ను సందర్శించి, కొబ్బరి వ్యర్థాల నుండి తయారు చేస్తున్న ఉత్పత్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. వ్యర్థాలను వినియోగదాయకమైన ఉత్పత్తులుగా మార్చే ప్రక్రియను మరింత అభివృద్ధి పరచాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎస్టేట్ పరిధిలో ఉన్న ఎంఆర్ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) సెంటర్ ను సందర్శించి నగరంలో సేకరించబడుతున్న పొడి చెత్త వ్యర్థాలను వర్గీకరించి (సెగ్రిగేషన్) తిరిగి వినియోగానికి సిద్ధం చేసే విధానాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. చెత్త వర్గీకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఇక ఎస్టేట్ పరిధిలో ఉన్న సి డి (కన్ స్ట్రక్షన్ అండ్ ఇమోలేషన్) వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ ను కూడా తనిఖీ చేశారు. గత వారంలో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించిన నేపథ్యంలో, ప్రస్తుతం ఆ పనులు పూర్తయ్యాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించి తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వహణను క్రమం తప్పకుండా కొనసాగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రవీంద్రారెడ్డి ఉన్నారు.

# విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించాలి

రాయచోటి మార్చి 12 ప్రభాతవార్త

విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి కోరారు. గురువారం ఉదయం రాయచోటిలోని డైట్‌లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృద్ధిపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో చదవడం, రాయడం, లెక్కించడం వంటి నైపుణ్యాలు పెరగడానికి కనీస అభ్యసన సామర్థ్యాలు ఎంతో అవసరమన్నారు. ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి నుంచే ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు ఆ సామర్థ్యాలను సాధించేలా బోధన చేయాలని సూచించారు. ఇందుకోసం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆసక్తికరమైన మరియు అర్థవంతమైన బోధనా పద్ధతులను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ గిరిబాబు యాదవ్, డైట్ అధ్యాపకులు




తిరుపతి శ్రీనివాస్, వైసీ రెడ్డప్ప రెడ్డి, కేదార్నాథ్, వెంకట సుబ్బారెడ్డి, శివప్రసాద్, రాయచోటి డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పశువులను నీడషెడ్ ఉంచండి



రామసముద్రం మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రపశువైద్యాధికారిని పావని గురువారం సిబ్బంది రైతులతో సమావేశం నిర్వహించారు. వేసవి కాలంలో జంతువులను ఎండ తీవ్రత నుండి రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సిబ్బందికి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జంతువులను ఎల్లప్పుడూ నీడ, షెడ్ ఉంచాలని జంతువులకు తగినంత చల్లటి తాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జంతువుల షెడ్ల పైకప్పులను గడ్డితో కప్పి ఉంచడం వల్ల లోపలి భాగం చల్లగా ఉంటుందని పై కప్పుకుతెలుపు రంగు వేయడం లేదా మట్టితో పూతవేయడం కూడ వేడి తీవ్రతను తగ్గించడానికి సహాయ పడుతుందని, నీరసం ఆహారం పట్ల ఆసక్తి వంటి ఏవైనా అసాధా రణతలు కనిపిస్తే వెంటనే పశువైద్యులను సంప్రదించడని తాగే నీటిలో కొద్దిగా ఉప్పు కలపడం వల్ల ఎలక్ట్రో లైట్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందన్నారు. ఈ నెల 16 నుంచి గ్రామాల్లో గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందని, గాలికుంటు లక్ష ్మణాలు పశువు నోటిలో పుండ్లు, కాలిగిట్టలో పుండ్లు ఏర్ప డి చెత్తలు పడటం గాలికుంటు వ్యాధిలక్ష ్మణాలని ప్రతి పాడి పశువుల యజ మానులు టీకాలు వేయించికోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ పావని సి బ్బంది రైతులు పాల్గొన్నారు.

## టీకా తప్పని సరిగ్గా వేయించాలి



తొండూరు మార్చి 12 ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు డాక్టర్ సుభాషిణి సమక్షంలో 14 సంవత్సరముల వయస్సు కలిగిన తొండూరు, మల్లెల మరియు ఇనగలూరు జిల్లాపరిషత్ ఉన్నత ఓపాఠశాలల విద్యార్థినులకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ కొరకు హ్యూమన్ పాపిలోమా వైరస్ ( బీశిజు) టీకా వేశారు. ఈ రోజు 83 మంది అమ్మాయిలకు గాను 24 మందికి టీకాలు వేశారు. 14 సంవత్సరముల లోపు అమ్మాయిలకు వారి తల్లితండ్రుల నుండి టీకా వేయుంచుకొనుటకు సమ్మతి పత్రం అవసరమని తెలిపారు. తల్లి తండ్రులు వారి పిల్లలకు బీశిజు టీకా తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. టీకాలు వేయించుకున్న వారికి సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారీ మల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరీ, మంజుల, అంజలి, మధుర మరియు ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## బాలికలందరూ హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలి



ప్రొద్దుటూరు అర్బన్ , మార్చి 12, ప్రభాతవార్త :

హెచ్పివి వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సభ్యుడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్.పి.వి టీకా వేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మెంబర్ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు 14 నుండి 15 ఏళ్ల లోపు బాలికలందరూ తప్పనిసరిగా హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు డాక్టర్.బి పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. డాక్టర్, తేజ, డాక్టర్. హిమబిందు మాట్లాడుతూ వ్యాధి వచ్చాక బాధపడటం కంటే, రాకముందే నివారించడం మేలని తెలియజేశారు.14 నుండి 15 ఏళ్ల లోపు వయస్సు గల బాలికలు హాజరై టీకాలు వేయించు కున్నారు. టీకాలు వేసిన అనంతరం వారికి సర్టిఫికెట్ కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టౌన్ బిజెపి ప్రెసిడెంట్ నరేంద్ర, కమ్యూనిటీ ఆర్గనైజర్, ఎం. వి. సుబ్బారెడ్డి. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, శోభ రాణి, ఫార్మసిస్ట్,స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి

కురబలకోట మార్చి 12 ప్రభాతవార్త

ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుదాం ఊరిబడిని కాపాడుకుందాం అనే నినాదంతోచేపట్టిన కార్యక్రమాన్ని ఈరోజు మండలంలోని మండల కేంద్రమైన కురబలకోట ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గంగయ్య మాట్లాడుతూ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని తల్లి తండ్రులు వద్దకు తీసుకుపోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఈ విషయాన్ని తల్లి తండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే బడి ఈడు పిల్లల అందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని పేర్కొన్నారూ. పాఠశాలల్లో హాజరు శాతం మెరుగుపడేందుకు ప్రభుత్వ టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :

జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిపై గురువారం కలెక్టరేట్‌లో డిఆర్ఓ ఎల్‌పిజి గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు, సివిల్‌సప్లై విభాగానికి సంబందించిన డిప్యూటి తహశీల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ఎటువంటి కొరత లేదన్నారు. జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు అవసరమైన సిలిండర్లు చిత్తూరు, కడప, అనంతపురం డిపోల నుండి నిరంతరంగా సరఫరా అవుతున్నాయన్నారు. గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సరఫరా సక్రమంగా కొనసాగుతుందన్నారు. ప్రజలు గ్యాస్ సిలిండర్లరు సాధారణంగా ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా, గ్యాస్ కంపెనీలకు సంబందించిన ఆన్‌లైన్ యాప్‌లు, ఇతర డిజిటల్ వేదికల ద్వారా బుక్ చేసుకోవచ్చునన్నారు. బుకింగ్ చేసిన సిలిండర్లు మరుసటి రోజే వినియోగదారులకు డిలవరి అవుతాయన్నారు. గ్యాస్ సిలిందర్లపై ప్రజలు ఎలాంటి అపోహాలు పెట్టుకోరాదన్నారు. అమెరికా, ఇరాన్‌ల మద్య నెలకొన్న ఉద్రిక్తతలతో గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడుతుందనే విధంగా



మాట్లాడుతున్న డిఆర్ఓ మదుసూదన్‌రావు

సోషల్‌మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మరాదంటూ తెలిపారు. వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌సి డిప్యూటి కలెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, సిఎస్ డిటిలు బాలాజి, గ్యాస్‌ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

రాజంపేట, 'మార్చి 12 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా గురువారం14 సంవత్సరముల నుండి 15 ఏళ్ల లోపు బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్కు శ్రీకారం చుట్టారు. రాజంపేట పట్టణం మన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి సౌజన్య ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వాక్సిన్ బాలికలకు వేయడం ప్రారంభించారు. ఈ



బాలికకు వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య కార్యకర్త

కార్యక్రమంలో రాజంపేట ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నాగేశ్వరరాజు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ చెన్న కృష్ణ, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని దీని వల్ల గర్భాశయ క్యాన్సర్ అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చెన్నమ్మ, డిఈఓ నీరజ, హెల్త్ సూపర్వైజర్ వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం ఏనం విజయకుమారి, ఫార్మసిస్ట్ నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ జమీరుల్లా పాల్గొన్నారు.

## వైభవంగా నడివీధి గంగమ్మ జాతర

ఒంటిమిట్ట మార్చి.12. ప్రభాతవార్త

ఒంటిమిట్ట నడివీధిలో వెలసిన గంగమ్మ తల్లికి గురువారం గ్రామస్తులు ఆడంబరంగా భక్తిశ్రద్ధలతో జాతర నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల్లో నిర్వాహకులు విద్యుత్ దీపాలంకరణలు, అమ్మవారి విద్యుత్ ముఖచిత్రాలు నెలకొల్పడం



జరిగింది. అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం కంసలాచారి ఇంటి నుంచి బంకమట్టితో చేసిన గంగమ్మ తల్లి విగ్రహాన్ని డప్పులతో, బాణా సంచాలతో, మొక్కుబడులతో జంతుబలులు నిర్వహిస్తూ ఉత్సవం చేస్తూ తాత్కాలికంగా నెలకొల్పిన ఆలయం వద్దకు తీసుకొని వచ్చి నెలకొల్పడం జరిగింది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ జాతరను విజయవంతంగా పూర్తి చేశారు. జాతర కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్థానిక పోలీసు సిబ్బంది గట్టి భద్రతను కల్పించారు.

గ్రామస్తుల, నిర్వాహకుల ఆహ్వానం మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గంగమ్మ తల్లిని దర్శించి మండలమంతా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు ముద్దుకృష్ణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల. నరసింహారెడ్డి, మోదుగుల. పెంచలయ్య, అంగదాల .వెంకటసుబ్బయ్య, ఏవన్ కాంట్రాక్టర్ వెంకటరమణ, కొత్తపల్లె .బొబ్బిలి రాయుడు, బెస్త పల్లె వెంకటరమణ, మీనుగ. వెంకటరమణ, పత్తి. సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ కాలేజీయేట్ అథ్లెటిక్స్ పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్ , మార్చి 12, ప్రభాతవార్త :

యోగి వేమన యూనివర్సిటీ వార్షిక కాలేజీయేట్ అథ్లెటిక్స్ పోటీలను విద్యార్థులకు మార్చి 17,18 వ తేదీన ప్రొద్దుటూరులోని వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు 17 వ తేదీ ఉదయం 8 గంటలకు వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు సమయంలో విద్యార్థులు తమ కాలేజీకి సంబంధించిన స్టడీ సర్టిఫికెటి మరియు యస్. యస్. సి. మార్క్స్ మేమోను వారి కళాశాల ప్రిన్సిపల్ తో అటెస్టెడ్ చేయించుకొని నమోదు సమయంలో అక్కడ అధికారులకు అందించాలని వివరించారు. అలాగే పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు కాలేజీ వారు భోజన మరియు వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9573731893, 9052540530 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణే లక్ష్యం

మైదుకూరు, మార్చి 12, ప్రభాతవార్త:

వనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డా.వెంకట శ్రీకాంత్, డా. తేజ్‌దీప్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్‌పివి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక కేజీబీవీ విద్యార్థినులు మరియు హైస్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.14 నుండి 15 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికలకు ప్రాధాన్యతనిస్తూ 25 మంది కి ఈ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి వచ్చిన తర్వాత బాధపడటం కంటే, రాకుండా ముందుగానే జాగ్రత్త పడటం ఉత్తమం. ప్రభుత్వ ఉచిత వ్యాక్సినేషన్ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి. తల్లిదండ్రులు తమ ఆడపిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

పీలేరు మార్చి 12 ప్రభాతవార్త:

స్టేట్ మైనారిటీ సెక్రెటరీ షేక్ షౌకత్ అలీ మరియు పాత బస్టాండ్ క్లస్టర్ షేక్ ఇస్మాయిల్ మరియు పీలేరు కో క్లస్టర్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఎగ్జామ్స్ కావాల్సిన ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్సిల్స్,ఎరేజర్స్,షాప్ నర్స్,ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఏ.కిరణ్మయి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

డీఈఓకు యూటీఎఫ్ వినతి



మదనపల్లె క్రైమ్, మార్చి 12 ప్రభాతవార్త.

జిల్లాలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటిఎఫ్) జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖాధికారికి (డిఈఓ ) వినతిపత్రం అందజేశారు. గురువారం మదనపల్లిలో డీఈఓను కలిసిన నాయకులు, ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కేంద్రంగా ఉన్నందున, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను ఇక్కడే నిర్వహించాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ రీయంబర్స్మెంట్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, బకాయిలు విడుదల చేయాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించేందుకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. సమగ్ర శిక్ష కింద అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాల నిర్మాణ పనులకు అనుమతులు ఇచ్చి, అందుబాటులో ఉన్న నిధులను ఖర్చు చేసేందుకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భోజనపు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హేమలత, జిల్లా కార్యదర్శులు పురం వెంకటరమణ, ఆదినారాయణ, మండల నాయకులు నాగభూషణం, విజయ్ కుమార్, చలపతి, హరి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి



సిమెంట్ రోడ్ల భూమి పూజలో పాల్గొన్న జగన్మోహన్ రాజు

రాజంపేట,మార్చి 12 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కోరారు. గురువారం మండలంలోని గట్టుమీద పల్లెలో అరవై లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లకు ఆయన పార్టీ నాయకులతో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు. సిమెంట్ కాంక్రీట్ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల బాగోగుల కోసమే నిరంతరం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని,ఈ రోడ్డు నిర్మాణం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన రవాణా సదుపాయాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు పొందూరు కొండయ్య నాయుడు,మాజీ ఎంపీటీసీ గుడారు సుబ్రహ్మణ్యంనాయుడు, గ్రామ ఉపసర్పంచ్ నాగినేని నరసింహులు, సీనియర్ నాయకులు నాగినేని నాగేశ్వరరావు నాయుడు,పత్తిపాటి రవి నాయుడు, మారోతూ కృష్ణా నాయుడు,గ్రామ కమిటీ అధ్యక్షులు గుడారు నరేష్ నాయుడు, డైరెక్టర్ పరశురాం నాయుడు,కో క్లస్టర్ సతీష్ నాయుడు, పత్తిపాటి చెంగయ్య నాయుడు, సీనియర్ నాయకులు దాసరి కళాధర్,మేకా నరసింహులు నాయుడు,పత్తిపాటి సుబ్రహ్మణ్యం, చుండు సుధీర్, పంచాయతీరాజ్ ఏఇ రమణ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్వహణకు విరాళం

రాయచోటి మార్చి 12 ప్రభాతవార్త

గురువారం రోజు సాయంత్రం పట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయం నందు టీచర్ ఆదిమూలం రామచంద్ర రెడ్డి కుమార్తె ఆదిమూలం సాయి చరిత, రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.10,116ల చెక్కును విరాళంగా అందజేశారు.



## పీహెచ్‌సీలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం

పులివెందుల మార్చి 12 , ప్రభాతవార్త :

మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. సర్వికల్ క్యాన్సర్ నివారణలో ఈ టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు మాట్లాడుతూ, 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని సూచించారు. ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పాఠశాల విద్యార్థినులకు టీకాలు వేయడంతో పాటు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా అవసరం



బద్వేలు అర్బన్ ,మార్చి 12, ప్రభాతవార్త

బాలికలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షించేందుకు హెచ్‌పీవీ టీకా ఎంతో ముఖ్యమని బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రితేష్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం బద్వేలు మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు 14 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నాయని తెలిపారు. చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో 14 నుంచి 15 సంవత్సరాల లోపు వయస్సు గల 19 మంది బాలికలు టీకా వేయించుకున్నారు. టీకా అనంతరం వారికి సర్టిఫికెట్లు కూడా అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంగళరెడ్డి, మనోహర్ రెడ్డి బెనర్జీ, సుధాకర్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ జె. వినయ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. వెంగయ్య, కె. చంద్రావతి, స్టాఫ్ నర్స్ మాధవి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19 బాలికలకు HPV టీకాలు

నందలూరు, మార్చి 12 ,ప్రభాతవార్త:

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీశిజు టీకా కార్యక్రమాన్ని నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రారంభించారు. వైద్యాధికారి శరత్



కమల్ మాట్లాడుతూ మండలంలోని 14 సంవత్సరాల బాలికలు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలో మొత్తం 412 మంది అర్హులైన బాలికలు ఉండగా మొదటి రోజు 19 మందికి టీకా అందించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి బాలిక తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్లమెంట్ అధ్యక్షుడు సాయి లోకేష్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, ఎంపిటిసి సుభాన్ మైనార్టీ నాయకులు షబ్బీర్, బీజేపీ నాయకులు ఆది నారాయణ, బాబు , జయ కుమార్ రాచూరి మురళి, చిట్టిబోయిన వెంకటసుబ్బయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్సార్‌కు ఘన నివాళి

ప్రొద్దుటూరు మార్చి 12 ప్రభాతవార్త

వైయస్సార్‌సీపి 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాలు వద్ద ఉన్న డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు జగన్ అభిమానులకు వైయస్సార్‌సీపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2029లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా కృషి చేస్తేనే అది సాధ్యమవుతుందని తెలిపారు అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా తిరిగి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గెలిపించుకొని క్యాబినెట్ మంత్రిగా చూడాలన్నదే ప్రొద్దుటూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అభిమానుల ఆకాంక్ష అన్నారు ఆ దిశగా ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోవా ప్రభాకరరెడ్డి, రంగారెడ్డి 3వ వార్డు భాష మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహ దినోత్సవం

వేంపల్లె మార్చి 12 (ప్రభాతవార్త)

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహ దినోత్సవాన్ని చరిత్ర శాఖ, తెలుగు శాఖల ఆధ్వర్యంలో



నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ ఎల్. నాగలక్ష్మి దేవి అధ్యక్షత వహించారు. చరిత్ర శాఖాధిపతి బాలకొండ గంగాధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసా మార్గానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక ఉద్యమమని తెలిపారు. ఇది భారతీయుల్లో జాతీయతా భావం, ఐక్యత పెంపొందించడంతో పాటు తరువాత జరిగిన క్విట్ ఇండియా ఉద్యమానికి కూడా ప్రేరణగా నిలిచిందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధిపతి డా.మాధవరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డా.సుధాకర్, అధ్యాపకులు ప్రసాద్, తేజేంద్ర, కిరణ్మయి, షేక్ షఫీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

బద్వేలు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, గేయాలు, నాటికలు6 తదితర సాంస్కృతిక ప్రదర్శనలు అందించి ప్రేక్షకులను అలరించారు. విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పీఎంసీ చైర్మన్ పి. నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ జి. భారతి, కాలేజ్ ఇన్‌చార్జ్ ఈ. జకరయ్య, ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ ఎ. రామయ్యతో పాటు ఉపాధ్యాయులు ఎం. రామసుబ్బయ్య, ఎన్.వి. శేషారెడ్డి, ఆర్థర్, ఎస్. అనీషా బేగం, కె. శ్రీనివాసులు, సి. రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

